సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370
# మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం
TELANAGANA సంపుటి 7 సంచిక 208

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

గురువారం | 22 జనవరి | 2026 | పేజీలు : 12
HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



## ప్రగతి.. సేవ.. ఆయన దృక్పథం

# 8 మెన్ టీం ప్రస్థానం

## ప్రగతినగర్ 4వ డివిజన్లో సురేంద్ర కుమార్ యాదవ్ సేవా పథం

హైదరాబాద్లో సగటు ఉద్యోగి జీవితం అంటే.. ఆఫీసు, ఇల్లు, కుటుంబం, జీతం, ఉద్యోగంలో టార్గెట్లు, తలనొప్పులు.. నూటికి 99.99శాతం మంది వీటితోనే సరిపెట్టుకుంటూ ఉంటారు. ఇల్లు, ఆఫీసు దాటి బయటకు తొంగి కూడా చూడరు. ఇక, రెండో రకం ప్రజాసేవలో కొందరు మునిగిపోతారు. ఏదైనా రాజకీయ పార్టీలో బాధ్యత తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉండటం, సమస్యలు పరిష్కరించడం, అధికారుల చుట్టూ తిరగడం, ప్రజా ప్రతినిధులతో సత్సంబంధాలు పెంచుకోవడం వంటివన్నీ పూర్తిస్థాయి ప్రజా సేవకులుగా మారిపోతారు.కానీ, ఇప్పుడు మనం చెప్పుకోబోయే వ్యక్తి అలా కాదు.. ఉద్యోగం, నాయకత్వం రెండింటినీ వంటబట్టించుకున్న సాహసికుడు. ప్రజాసేవ కోసం అవసరమైతే ప్రజా ప్రతినిధులను ఒప్పించడం, కావలసి వస్తే అధికారులను మచ్చిక చేసుకొని కాలనీల సమస్యలు తీర్చడం, అవసరార్థులు ఏదైనా సాయం అడిగితే లేదనకుండా చేయడం.. ఇలా ఓవైపు ఉద్యోగం, మరోవైపు ప్రజాసేవను సమపాళ్లలో



రంగరించుకుంటూ అందరిచేతా శెభాష్ అనిపించుకుంటున్నారు. స్థానికుల నోట్లో నాలుకలా మారిపోయారు. ఉపాధి కోసం, కుటుంబ పోషణ కోసం ఉద్యోగం చేస్తూనే.. తన స్వభావం, లక్ష్యం, ఆశయం కోసం ప్రజాసేవను సమానంగా సాగదీస్తున్నానంటారాయన. ఆయనే సురేంద్ర కుమార్ యాదవ్. ఆయన హైదరాబాద్ పయనం, ప్రగతినగర్ ప్రస్థానం ఎలా సాగుతోందో వివరంగా చూద్దాం...

- ప్రతికూలతలను పటాపంచలు చేసిన సంకల్పం
- ప్రజాసేవ ప్రధాన లక్ష్యంగా సాగుతున్న ప్రయాణం
- సమపాళ్లలో రంగరించిన సేవ, అభివృద్ధి, ఆధ్యాత్మికం
- ఎయిట్మెన్ టీమ్'తో అభివృద్ధికి బాటలు వేస్తోన్న బృందం

### హైదరాబాద్ ప్రస్థానం :

సురేంద్ర కుమార్ యాదవ్ ఉన్నత చదువుల కోసం దాదాపు మూడు దశాబ్దాల క్రితం..1998లోనే హైదరాబాద్ వచ్చారు. డిప్లొమా, అనంతరం బీటెక్ పూర్తి చేశారు. కూకట్పల్లి హౌసింగ్ బోర్డులో తొలుత నివాసం ఉన్న సురేంద్రకుమార్ యాదవ్.. 2010లో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్లో స్థిరపడ్డారు. ఉద్యోగం చేసుకుంటూ సాధారణ జీవితం గడుపుతూనే.. తన చుట్టూ ఉన్న ప్రాంతంలో నెలకొన్న సమస్యలు, ప్రజల అవసరాలు, ఆయన్ని ప్రజాసేవ వైపు దృష్టి మళ్లించాయి.



### ప్రచారంతో మొదలైన రాజకీయ పరిచయం :

పదహారేళ్ల క్రితమే సురేంద్రకుమార్ యాదవ్ రాజకీయ ప్రస్థానం మొదలయ్యింది. 2010 లో ప్రగతినగర్లో జరిగిన ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు. అప్పటి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు, ఎంపీటీసీలకు మద్దతు ఇవ్వడం ద్వారా రాజకీయ అనుభవాన్ని సంపాదించారు. ఆ తర్వాత 2021-22 కాలంలో రాజకీయాల్లో మరింత యాక్టివ్గా మారిన సురేంద్ర కుమార్.. అప్పటి టీఆర్ఎస్ పార్టీలో నాలుగో డివిజన్ వైస్ ప్రెసిడెంట్గా ఎన్నికయ్యారు. ఆ సమయంలో మేయర్తో పాటు.. పలువురు కార్పొరేటర్లు, ఆ పార్టీకి చెందిన ముఖ్యనేతల మద్దతు లభించింది. కానీ, రాజకీయ ఎదుగుదలతో పాటే.. తనకు వస్తున్న సానుభూతి చూసి ఓర్వలేని కొంతమంది గిట్టని వాళ్లతో వ్యతిరేకత కూడా మొదలైంది. కావాలనే ఆర్థికంగా, మానసికంగా కొంతమంది ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేశారు.



## సక్సెస్‌ఫుల్‌గా 'ఎయిట్‌మెన్ టీమ్ జర్నీ' :

2023 శాసనసభ ఎన్నికలకు ముందు ఒక వ్యక్తి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవడంతో, ఆయనకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు సురేంద్రకుమార్. అదే సమయంలో ఎనిమిది మంది మిత్రులతో మిత్రబృందం యుగేందర్ రెడ్డి, సుబ్బు,శివకుమార్, గోవింద్ యాదవ్,వెంకటరావు యాదవ్, మహమ్మద్,ఓంకార్ కలిసి కొత్త జర్నీ మొదలైంది. ఈ టీమ్ జర్నీ సురేంద్ర కుమార్తో పాటు.. ఆయన వెంట ఉన్న వాళ్లకు సరికొత్త జోష్ అందించింది. నాలుగో డివిజన్లో టీఆర్ఎస్ తరపున ప్రచారం, బూత్ కమిటీ సభ్యులుగా ఇంటింటింటికీ తిరుగుతూ క్యాంపెయిన్లు.. అన్నీ ఆ టీమ్తోనే సాగాయి. మిగతావాళ్లందరి కన్నా ఈ 'ఎయిట్మెన్ టీమ్' వర్క్ అప్పటి ఎమ్మెల్యే అభ్యర్థితో సహా, మిగతా ముఖ్యనేతలను కూడా ఆకట్టుకుంది. ఎన్నికల ఫలితాలు అనుకూలంగా రావడం, ఎమ్మెల్యే కూడా అభినందించడం ఈ 'ఎయిట్మెన్ టీమ్' కు మరింత ఆత్మవిశ్వాసం ఇచ్చాయి.














# రోడ్డు నిర్మాణం.. అభివృద్ధి ప్రయాణంలో కీలక మలుపు

సురక్ష హాస్పిటల్ వెనుకవైపు ఉన్న ఓ రోడ్డు నిర్మాణం కోసమని తవ్వి.. దాదాపు తొమ్మిది నెలల పాటు అలాగే వదిలేయడంతో.. కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అంతకుమించి నాయకులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఓటు కూడా వేయబోమన్న స్థితికి పరిస్థితి వెళ్లింది. అయితే, సురేంద్రయాదవ్ నేతృత్వంలోని 'ఎయిట్మెన్ టీమ్' ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లింది. ఆ జెన్యూన్ సమస్యను తనదృష్టికిరావడం పట్ల ఎమ్మెల్యే కూడా అభినందించి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. మరోవైపు.. ఎన్నికల సమయంలో కాలనీ వాసులందరి నీ ఒప్పించి.. తమమీద భరోసా ఉంచండని, ఎన్నికలు పూర్తి కాగానే రోడ్డు సమస్య పరిష్కరిస్తామని సురేంద్ర కుమార్ యాదవ్ టీమ్ హామీ ఇచ్చింది. అందరితో తమ నాయకుడికి ఓట్లు వేయించింది. హామీ ఇచ్చినట్లుగానే.. ఎన్నికల తర్వాత నెలరోజుల్లోనే మాజీ మేయర్ నీలాగోపాల్ రెడ్డి మాజీ కార్పొరేటర్ దివాకర్ మద్దతుతో ఆ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించారు. ఇది సురేంద్ర కుమార్ యాదవ్ అండ్ 'ఎయిట్మెన్ టీమ్' సేవా ప్రయాణంలో కీలక మలుపుగా చెప్పుకోవచ్చు.






## 'ప్రగతి'పథంలో నాలుగో డివిజన్ :

ప్రజాసేవే మార్గంగా కొనసాగుతున్న ప్రయాణంలో.. కొన్ని ప్రతికూల పరిస్థితుల మధ్యే.. సురేంద్ర కుమార్ తన మిత్రబృందం అండతో 2024 జనవరి 26న నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానికుల అండదండ లతో రిపబ్లిక్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సక్సెస్తో ప్రగతినగర్ నాలుగో డివిజన్లో కొత్త సేవా ప్రయాణాన్ని అధికారికంగా మొదలుపెట్టారు. ఇక, అప్పటినుంచీ వెనుదిరిగి చూడలేదు. పదేళ్లుగా రోడ్డు లేని మోర్ సూపర్ మార్కెట్ వద్ద కొత్తగా రోడ్డు వేయించారు. కాలనీల్లో పార్కులను అభివృద్ధి చేశారు. చిన్న చిన్న కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే, మేయర్, ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగి సాధించారు. కాలనీ వాసుల ఫిర్యాదులకు వెంట వెంటనే స్పందిస్తూ.. స్ట్రీట్ లైట్స్, లైట్స్ రిపేర్, సానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు చేసేలా అధికారులపై ఒత్తిడి తీసుకొస్తుంటారు. బస్తీ దవాఖానా వద్ద పాముల సమస్య పరిష్కరించడం, వాటర్ ట్యాంకర్ ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తితే.. సీఐతో మాట్లాడి ప్రజలకు తిప్పలు తప్పేలా కార్యాచరణ రూపొందించడం, స్ట్రీట్ లైట్లు లేని ప్రాంతాల్లో కొత్త లైట్లు పెట్టించడం.. ఇలా ఏ చిన్న సమస్య ఎదురైనా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయించడం 'ఎయిట్మెన్ టీమ్' నిత్యకృత్యంగా మారింది. దీంతో, నాలుగో డివిజన్ ప్రజలు ఏ సమస్య ఉన్నా.. ముందుగా సురేంద్రయాదవ్ బృందానికే చెబుతారు. ఇన్కయిస్ రోడ్డు, కూడా మంజూరు చేయించారు. అంతేకాదు.. నాలుగో డివిజన్లో పార్కు కోసం 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు. ఇది ఈ 'ఎయిట్మెన్ టీమ్' సక్సెస్లో ప్రధాన అంశంగా చెప్పుకుంటారు. ఇక, తాజా పరిణామాల గురించి చెబుతూ.. .నిజాంపేట మున్సిపాలిటీ ప్రస్తుతం జీహెచ్ఎంసీలో విలీనం కావడం వల్ల కొంత ఆలస్యం అయినా, పెండింగ్ పనులన్నీ త్వరలోనే పూర్తవుతాయని, తాము వెంటపడి పూర్తి చేయిస్తామన్న నమ్మకం ఉందని ధీమాగా చెబుతున్నారు.





తాము బూత్ లెవెల్లో ప్రచారం చేసి గెలిపించుకున్న పలువురు అప్పటి రాష్ట్ర రాజకీయ పరిణామాల కారణంగా అధికార పార్టీలో చేరడం అనివార్యమైంది. దీంతో, 2024లో తన మిత్రబృందంతో కలిసి సురేంద్ర కుమార్ యాదవ్ కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తమ ప్రాంత ప్రజా ప్రతినిధులు, ముఖ్యనేతల ప్రోద్బలంతో.. కాంగ్రెస్ నేతల మద్దతుతో ఈ మార్పు జరిగింది. ఆ తర్వాత మరింత ఉత్సాహంతో రాజకీయాల్లో, ప్రజాసేవలో పాల్గొంటున్నారు. అనంతరం వచ్చిన ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేయడం, తరచూ ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, మహిళా దినోత్సవ కార్యక్రమాలు చేపట్టడం వంటివి తమ ప్రజాసేవా షెడ్యూల్లో భాగమైపోయాయి. అలాగే, ఆధ్యాత్మికంగానూ శ్రీరామనవమి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు, సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు, పిల్లలకు డ్రాయింగ్ కాంపిటీషన్లు వంటివి నిర్వహించారు. అప్పుడప్పుడూ నిర్వహించే కార్యక్రమాలు మాత్రమే కావు.. నిరంతరం నిర్వహించే ఉచిత యోగా, మెడిటేషన్ కార్యక్రమాలు వంటి వాటితో డివిజన్ అంతటా సామాజిక చైతన్యం వెల్లివిరుస్తోంది.



# పార్టీ మారినా.. సేవా పథం


















# ఆధ్యాత్మిక సేవ 'శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి'





2023లో సురేంద్రకుమార్ యాదవ్ అండ్ టీమ్ ఆధ్యాత్మిక సేవ కోసం 'శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి' పేరుతో ఓ ఆర్గనైజేషన్ స్థాపించారు. ఈ సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారణ వేసుకున్న స్వాముల కోసం 2023లో మిత్రానగర్లో 45 రోజుల పాటు అన్నదానం నిర్వహించారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని నిర్ణయించుకొని.. 2025లో కూడా అయ్యప్ప మాలధారుల కోసం నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మిథిల నగర్లోని శ్రీ సంతాన సంపద వెంకటేశ్వర స్వామి ఆలయంలో 32 రోజుల పాటు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన 32 రోజుల పాటు.. ప్రతిరోజూ 150 నుంచి 200 మంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. దాతలు, సేవకులు, ప్రముఖుల సహకారంతో ఈ సేవ కొనసాగుతుందని సురేంద్రకుమార్ యాదవ్ చెబుతున్నారు. ప్రతియేటా 'శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి' ఆధ్వర్యంలో నిత్యాన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు.























## వెనక్కి తగ్గని సంకల్పం

# ధైర్యమే ఆయుధం









తమ వల్ల అభివృద్ధి పనులు జరిగి, స్థానికుల నుంచి ప్రశంసలు రావడాన్ని కొందరు జీర్ణించుకోలేకపోయారు. ఇలా ప్రజాసేవలో నిమగ్నమైన క్రమంలో ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వకోలేని కొందరు సురేంద్రయాదవ్ బృందాన్ని ఇబ్బందులు పెట్టారు. ఎలా వీలుంటే అలా వ్యతిరేక ప్రచారం చేశారు. లోకల్-నాన్ లోకల్ భావాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. కుటుంబ సభ్యులనూ బెదిరించే స్థాయి వరకు వెళ్లిన సంఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో బెదిరించారు. ఫోన్లలో దూషించారు. ఫ్లెక్సీలను తొలగించారు. దాడులు చేశారు. పైగా వాళ్లే.. పోలీసు కేసులు పెట్టారు. అయినా.. సురేంద్ర కుమార్ యాదవ్ ఎక్కడా





వెనక్కి తగ్గలేదు. ధైర్యంగా నిలబడ్డారు. తన టీమ్కు కూడా ధైర్యం చెప్పారు. అంతేకాదు.. ఆర్థిక లావాదేవీల పేరుతో కూడా దాడిచేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఈ క్రమంలో అవసరం ఉందంటూ ఒక నాయకుడు చేయి చాపితే.. సురేంద్ర కుమార్ యాదవ్.. తన దగ్గర లేకున్నా అప్పుతెచ్చి మరీ ఆ నాయకుడి ఆర్థిక అవసరం తీర్చాడు. కానీ, తిరిగి ఆ డబ్బులు అడిగితే అదే నాయకుడు మరికొందరితో కలిసి సురేంద్ర కుమార్ యాదవ్పై బెదిరింపులకు పాల్పడ్డాడు. డబ్బులు ఇచ్చేది లేదని తెగేసి చెప్పాడు. అయినా.. అలాంటి పరిణామాలను తృణ ప్రాయంగా వదిలేశారు సురేంద్ర కుమార్యాదవ్. కోర్టు, చట్టపరమైన మార్గాల్లోనే ఎదుర్కొని నిలబడ్డారు.







# సమస్యలకు పరిష్కారం ప్రజలతో మమేకం

సురేంద్ర కుమార్ యాదవ్ నేతృత్వంలోని 'ఎయిట్ మెన్ టీమ్' స్థానికంగా ఏ సమస్య వచ్చినా ప్రజల నోట్లో నాలుకలా మారిపోయారు. ప్రజల నమ్మకాన్ని కూడా వీళ్లు వమ్ము చేయడం లేదు. వాళ్లు ఆశించిన దానికన్నా ఎక్కువగా చేస్తున్నారు. దీంతో.. 'ఎయిట్ మెన్ టీమ్' ఏ కార్యక్రమం నిర్వహించినా కాలనీ వాసులు దిగ్విజయం చేస్తున్నారు. అలాంటివాటిలో కొన్ని చూద్దాం...






ఆశించిన దానికంటే ఎక్కువగా

గత ఆగస్టు నెలలో భారీ వర్షాలు కురిసిన సమయంలో ప్రగతి నగర్ నాలుగో డివిజన్లోని ఒక అపార్ట్మెంట్ గోడ కూలిపోయింది. దీంతో, వరద నీళ్లు ఆ అపార్ట్మెంట్ సెల్లార్ను ముంచెత్తాయి. రాత్రంతా సెల్లార్లో నిండిన నీళ్లతో అందులో ఉండేవాళ్లంతా బిక్కుబిక్కుమంటూ గడిపారు. దీంతో, ఆ అపార్ట్మెంట్లో ఉండే వాళ్లంతా సురేంద్ర కుమార్ యాదవ్కు సమాచారం ఇచ్చారు. వెంటనే హైడ్రావాళ్లతో మాట్లాడిన సురేంద్ర కుమార్ యాదవ్.. హైడ్రా టీమ్ను పిలిపించి.. సెల్లార్ లోంచి నీళ్లు తోడేయించారు. అపార్ట్మెంట్ వాసుల మన్ననలు పొందారు. ఇలాంటి సంఘటనలతో సురేంద్రయాదవ్ టీమ్కు స్థానికంగా ఆదరణ పెరిగింది. వీళ్లు ఏ







కార్యక్రమం నిర్వహించినా జనం

రావడం మొదలుపెట్టారు. అందులో భాగంగా... పహల్

గాంలో ఉగ్రదాడి జరిగిన సమయంలో ప్రగతి నగర్ నాలుగో డివిజన్ లో మృతులకు నివాళిగా ప్రత్యేక కార్యక్రమం చేశారు. అలాగే, అయోధ్యలో శ్రీరామున్ని ప్రతిష్ఠించిన రోజు డివిజన్లో 'జై శ్రీరామ్' అనే పేరుతో మరో కార్యక్రమం నిర్వహించారు. ఇక, శ్రీరామ నవమి సందర్భంగా ఉత్సవాలు నిర్వహించేందుకు సిద్ధమైతే వీళ్లకు ప్రజల్లో వస్తున్న ఆదరణ ఓర్వలేక కొందరు వ్యతిరేకించారు. పోలీసులకు కూడా ఫిర్యాదుచేశారు. ఆ కార్యక్రమాన్ని ఎలాగైనా అడ్డుకోవాలని చూశారు. కానీ, అందరి అంచనాలు పటాపంచలు చేస్తూ ఆ ప్రోగ్రాం దిగ్విజయవంతం అయ్యింది. శ్రీరాముల వారి కల్యాణ ఉత్సవానికి 500 మంది జనం వస్తారని అనుకుంటే.. కనీసం 1500 మంది జనం ఆ ప్రాంతంలో కిక్కిరిసిపోయారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ,శ్రీ నరసారెడ్డి భూపతి రెడ్డి కూన శ్రీశైలం గౌడ్ , కోలన్ శ్రీనివాస్ రెడ్డి , నీలా గోపాల్ రెడ్డి చిట్ల దివాకర్, కొలన్ రాజశేఖర్ రెడ్డి శ్రీమతి ఇందిరా వచ్చినారు.అప్పుడు చాలా సంతోషం అనిపించిందంటూరు సురేంద్రకుమార్ యాదవ్. నిజాంపేటలోని మధురానగర్ అయ్యప్పస్వామి దేవాలయంలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన



కార్యక్రమం రోజు అన్నదానం నిర్వహించారు. ఇక, దసరా వేళ.. బతుకమ్మ ఉత్సవం నిర్వహిస్తే.. ఏదో 100 మందిదాకా మహిళలు వస్తారనుకున్నారు. కానీ, దాదాపు 300 మంది మహిళలు బతుకమ్మలు పేర్చుకొని ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అది కూడా విజయవంతమయ్యిందని చెబుతారు సురేంద్రకుమార్ యాదవ్. అలాగే, మహిళా దినోత్సవం సందర్భంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేస్తే.. మహిళలు, సీనియర్ సిటిజన్స్, యూత్ పెద్ద సంఖ్యలో వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇక, స్థానికంగా మోర్ సూపర్ మార్కెట్ దగ్గర మంజీర ట్యాంకు స్థలంలో వాటర్ ట్యాంకర్స్ పార్కింగ్ ఇబ్బందికరంగా ఉంటే.. సీఐ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో, సీఐ డ్రైవర్లకు అవసరమైన సూచనలు ఇచ్చారు. అంతేకాదు.. త్వరలోనే ఎక్కువగా ఉన్న కొన్ని ట్యాంకర్లను అక్కడినుంచి షిఫ్ట్ చేస్తామని హామి ఇచ్చారు. విద్యతోనే ప్రగతి అని నమ్మిన సురేంద్ర కుమార్ యాదవ్ టీమ్.. ప్రగతినగర్ జెడ్పీ స్కూల్కు, వాసవి లే అవుట్ లో ఉన్న స్కూల్ కి విద్యార్థులకోసం టేబుల్స్ అందజేశారు. ఇక, ప్రగతినగర్ బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా నుంచి వచ్చే కాలుష్యాన్ని అరికట్టేందుకు.. కాలనీ వాసులతో సంతకాల సేకరణ చేపట్టారు.

## ప్రజాసేవలోనే సంతృప్తి :

ప్రగతినగర్లో ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న.. ఇప్పటికీ చూరగొంటున్న సురేంద్ర కుమార్ యాదవ్ స్వగ్రామం నెల్లూరు జిల్లా పోతిరెడ్డిపాలెం గ్రామం. అక్కడినుంచి హైదరాబాద్ వరకు సాగిన ప్రయాణం ఇది. ప్రజల మనసులు గెలిచిన నాయకత్వ లక్షణం ఉన్న వ్యక్తి విజయం ఇది. పార్టీలు మారినా, రాజకీయ ఒడిదుడుకులు ఎదురైనా, అభివృద్ధి జరిగితే చాలని భావించే వ్యక్తి, శక్తి సురేంద్ర కుమార్ యాదవ్.

అనిల్ కుమార్ కుంట..
సందేశ్ మీడియా...
93933 44405